తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

26 మే 2024

సంపుటి : 01

సంచిక : 358

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





## ఓటమికి ఖర్గేను బలిపశువును చేస్తారు

- తరవాత ఇవిఎంలు ట్యాంపర్ అంటూ ఏడుస్తారు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, విపక్షాలపై మోడీ విమర్శలు

**తరంగాలు-పట్నా,**

లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి ఓటమి ఖాయమని.. దీనికి మల్లికార్జున ఖర్గే ను కాంగ్రెస్ బలిపశువును చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఓటమి అనంతరం ఆ పార్టీ 'రాచకుటుంబం' విదేశీ పర్యటనలకు వెళ్లిపోతుందని తెలిపారు. ఎన్నికలు ముగియడానికి ముందే ప్రతిపక్ష కూటమి తన ఎగ్జిట్ పోల్స్‌తో ముందుకువచ్చింది. త్వరలో వారు ఈవీఎంలపై పడి ఏడుస్తారని ఎద్దేవా చేశారు. బిహార్‌లోని కారాకాట్, పాటలీపుత్రల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని, ప్రసంగించారు. 'ఇండియా' కూటమి తన దాస్యాన్ని చాటుతూ.. ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు వారిముందు ముజ్రా నృత్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలో అపహరణలు, హత్యలు -మిగతా 2 లో




# డ్రగ్స్ అన్న మాట వినరావద్దు



- కఠిన చర్యలు తీసుకోవాల్సిందే
- వర్షాకాలంలో ముందస్తు చర్యలకు సిద్ధం కావాలి
- కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించిన సిఎం రేవంత్
- డిజిఒపి, సిఎస్‌లతో పలు అంశాలపై సమీక్ష

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా చేయాలని భావించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌కు సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లారు. కమాండ్ కంట్రోల్‌లో ఉండే అధికారులు విధులు, ఇతర అంశాలపై సమీక్షిస్తుంచినట్లు తెలుస్తోంది. నార్కోటిక్స్ -మిగతా 2 లో

## ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలోనే టాప్




- పదేళ్లలో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలోనే టాప్
- పూర్తిగా స్థానికులకే ఉద్యోగావకాశాలు
- ఉపాధి కల్పన రంగంలో ముందున్న తెలంగాణ
- మీడియా సమావేశంలో కెటిఆర్ వివరణ

**తరంగాలు-హైదరాబాద్,**

కేసీఆర్ హయాంలో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశామని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ హయాంలో ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగానికి కూడా కొత్తగా నోటిఫికేషన్ రాలేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాకు వెల్లడించారు. తెలంగాణ ఏర్పడి ఒక దశాబ్ద కాలం అవుతోంది. ఉపాధి కల్పన రంగంలో తెలంగాణ అనేక విజయాలు -మిగతా 2 లో




### బెంగళూరు రేవ్ పార్టీ కేసు

-నటి హేమకు బెంగళూరు పోలీసుల నోటీసులు

-సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

బెంగళూరు,

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ఈ ఘటనపై మొత్తం 8 మందికి ఒకేసారి సీసీబీ పోలీసులు నోటీసులు జారీచేయడం జరిగింది. ఇందులో టాలీవుడ్ నటి హేమ కూడా ఉన్నారు. రక్త నమూనాలలో డ్రగ్స్ తీసుకున్నారని తేలిన వారికి సీసీబీ నోటీసులు జారీచేసింది. సోమవారం ఉదయం 10 గంటలకు బెంగళూరు పోలీసుల ఎదుట -మిగతా 2 లో



## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం

- ఒక్క సీటు కోసం బరిలో మొత్తం 52మంది
- 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్
- ఎన్నిక కోసం భారీగా ఏర్పాట్లు..మూతపడ్డ వైన్ షాపులు

**తరంగాలు-హైదరాబాద్,**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, బీజేపీ తరపున ప్రేమేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి బరిలోకి దిగిన విషయం తెలిసిందే. మొత్తం 52 మంది పోటీలో ఉన్నారు. వీరిలో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ కూడా విస్తృతంగా ప్రచారం చేశారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రచారం ముగిసింది. 27వ తేదీ సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. మొత్తం -మిగతా 2 లో

## జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం

- వచ్చే ఏడాది ఏప్రిల్ 23తో అకడమిక్ ముగింపు
- దసరా, సంక్రాంతి సెలవుల తేదీలు ప్రకటించిన విద్యాశాఖ

**తరంగాలు-హైదరాబాద్,**



తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సర క్యాలెండర్‌ను అధికారులు విడుదల చేశారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది 23 ఏప్రిల్ వరకు కొనసాగ నున్నాయి. తెలంగాణలోని పాఠశాలలకు సంబంధించిన 2024-25 -మిగతా 2 లో

## కెసిఆర్, కెటిఆర్ లాంటి వారు వచ్చినా గెలుపును ఆపలేరు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో నా విజయం ఖాయమైంది
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న



**తరంగాలు- నల్లగొండ**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కేసీఆర్, కేటీఆర్ లాంటి వాళ్ళు వంద మంది వచ్చినా తన గెలుపును అడ్డుకోలేరని కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. ఒంటరిగానే తీన్మార్ మల్లన్న ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడాడని .. కాంగ్రెస్ పార్టీ తనకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందన్నారు. మే 25వ తేదీ శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లతో కాంగ్రెస్ ఎన్నికల -మిగతా 2 లో



### బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వలేదు

-ఇస్తే నిరుద్యోగులు ఎందుకు ప్రశ్నిస్తారు

-ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో ఈటెల విమర్శలు

ఖమ్మం,

పదేళ్లలో భారాస ఉద్యోగాలు కల్పించలేకపోయిందని భాజపా నేత ఈటల రాజేందర్ విమర్శించారు. -మిగతా 2 లో

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper

# ఓటమికి ఖర్గేను బలిపశువును చేస్తారు

(మొదటి తరువాయి)

సర్వసాధారణమే. కొన్ని రాష్ట్రాల సీఎంలు బిహారీలను దుర్భాషలాడుతుంటే ఆర్జేడీ మాత్రం నోరు మెదపదు. వారి ఆత్మగౌరవాన్నీ పట్టించుకోదు. ప్రస్తుత ఎల్ఈడీ బల్బుల యుగంలోనూ లాంతరుతో తిరుగుతూ.. రాష్ట్రం మొత్తాన్ని చీకట్లో ఉంచి, కేవలం తన ఇంటిని మాత్రమే వెలిగిస్తోందని లాలూ గుర్తును పోలుస్తూ ఎద్దేవా చేశారు. భూములు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చినవారు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. అవినీతిపరులంతా కటకటాల వెనక్కి వెళ్లాల్సిందే అని ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఎస్సీలు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను కాజేసేందుకు 'ఇండియా' కూటమి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటానని మోదీ తెలిపారు. శక్తిమంతమైన భారత్‌కు ప్రపంచవేదికపై సరైన న్యాయం చేయగల ప్రధాని అవసరం. కానీ, ఈ పదవి విషయంలో విపక్ష కూటమి.. కుర్చీలాట ఆడాలనే ఉద్దేశంతో ఉంది. కాంగ్రెస్, ఆర్జేడీ, ఎన్సీపీ, సమాజ్‌వాదీ తదితర కుటుంబ పార్టీలకు చెందినవారు ప్రధానిగా కొద్దికాలం పాటు కొనసాగాలని చూస్తున్నారని విమర్శించారు

# బెంగళూరు రేవ్ పార్టీ కేసు

(మొదటి తరువాయి)

హాజరు కావాలని నోటీసుల్లో సీసీబీ స్పష్టంగా పేర్కొన్నది. కాగా.. రేవ్ పార్టీలో పట్టుబడిన 101 మంది బ్లడ్ శాంపిల్స్ పరీక్షలు చేయగా.. 86 మందికి రక్త నమూనాలలో డ్రగ్స్ ఆనవాళ్లు ఉన్నట్లు తేలిన సంగతి తెలిసిందే. ఇందులో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నారు. పార్టీలో ఉన్న 30 మందిలో 27 మంది మహిళలు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ కావడం గమనార్హం. డ్రగ్స్ తీసుకున్న వారందరికీ సీసీబీ పోలీసులు నోటీసులు పంపుతున్నారు. పాజిటివ్ వచ్చిన వారందరికీ విడతల వారీగా నోటీసులు ఇవ్వడం జరుగుతోంది. తొలి విడతలో 8 మందికి బెంగళూరు సీసీబీ నోటీసులు జారీ చేసింది. ఠవ్ పార్టీలో పాల్గొన్న తెలుగు వారందరికీ పాజిటివ్ అని తేలింది. పాజిటివ్ వచ్చిన వారిలో నటి హేమతో పాటు ఆషీరాయ్, పార్టీ నిర్వహించిన వాసుతో పాటు పలువురు ఉన్నారు. అబ్బే.. తాను రేవ్ పార్టీలోకి పోలేదని హైదరాబాద్ ఫామ్‌హౌస్‌లోని ఓ వీడియో.. ఆ మరుసటి రోజు పచ్చడి చేస్తున్నట్లు మరో వీడియో రిలీజ్ చేసింది హేమ. హేమ ఫొటోను బెంగళూరు పోలీసులు రిలీజ్ చేయడం సీన్ మొత్తం రివర్స్‌య్యింది. కృష్ణవేణి పేరుతో నటి హేమ పార్టీకి హాజరైంది. పోలీసు రికార్డుల్లోనూ హేమ పేరు కృష్ణవేణిగా నమోదు చేయడం జరిగింది. అయితే.. హేమను బాధితురాలిగా పరిగణించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వలేదు

(మొదటి తరువాయి)

అలా కల్పించివుంటే ఇవాళ నిరుద్యోగులు ఎందుకు ప్రశ్నిస్తారని అన్నారు. ఉద్యోగాలు కల్పించక పోగా ..ఇచ్చామని చెప్పడం మరింత దారుణమని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడే ఏమీ చేయని భారాస ఇప్పుడెలా చేస్తుందని ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాలు పక్కదారి పట్టాయన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్లు, సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం మాత్రమే అమలవుతోందని చెప్పారు. మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. పట్టభద్రులను చిన్నచూపు చూసిన పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు రావడం లేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు.

# జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం

(మొదటి తరువాయి)

విద్యాసంవత్సరానికి సంబంధించిన
అకడమిక్ క్యాలెండర్‌ను ప్రభుత్వంవిడుదల చేసింది. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేయనున్నాయి. ఈ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం జూన్ 12న పాఠశాలలు ప్రారంభమై ఏప్రిల్ 23 వరకు కొనసాగనున్నాయి. 2025 ఫిబ్రవరి 28 లోపు పదో తరగతి ప్రి ఫైనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చిలో ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 2 నుంచి 14 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు, అప్పర్ ప్రైమరీకి ఉదయం 9 నుంచి 4.15 వరకు తరగతులు జరగనున్నాయి. జంటనగరాల్లో ఉదయం 8.45 నుండి సాయంత్రం 4 వరకు హై స్కూల్స్ నడవనున్నాయి. ప్రతీ రోజూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఐదు నిమిషాల పాటు యోగా, మెడిటేషన్ క్లాసులు ఉండనున్నాయి. 45 నిమిషాల పాటు లంచ్ బ్రేక్ ఉండనుంది. ప్రతి అరు నెలలకు విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలల్లో 90 శాతం విద్యార్థుల అటెండెన్స్ నమోదు అయ్యేలా చూడాలంది విద్యాశాఖ. విద్యార్థులు పాఠశాలలకు రెగ్యులర్ గా వచ్చేలా ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ శ్రద్ధ వహించాలని ఆదేశించింది.

# డ్రగ్స్ అన్న మాట వినరావద్దు

(మొదటి తరువాయి)

బ్యూరో పనితీరుపై ఆరా తీసిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో డ్రగ్స్ అనే పదం వినిపించకూడదు అని ఆదేశించారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే యువతపై డ్రగ్స్, మత్తు పదార్థాలు తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. నార్కోటిక్స్ బ్యూరోకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకబడ్జెట్ కేటాయించింది. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు అరికట్టడంతో పాటు అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో గుర్తించి చర్యలు తీసుకోవడంపై చర్చించారు. ఇటీవల బెంగళూరు శివారులో జరిగిన రేవ్ పార్టీ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. టాలీవుడ్ సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నేతలు ఆ పార్టీలో డ్రగ్స్ వినియోగించారని బెంగళూరు పోలీసులు ప్రకటించడంతో ఈ సమీక్షపై ఉత్కంఠ నెలకొంది.



బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శనివారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి కమాండ్ కంట్రోల్‌కు వచ్చిన ఆయనకు సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సెక్యూరిటీ వింగ్, డ్రగ్స్ కంట్రోల్ వింగ్‌లను సీఎం పరిశీలించారు. అధికారుల విధుల గురించి తెలుసుకుని, వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నార్కోటిక్స్ బ్యూరోకు బడ్జెట్ కేటాయించిన నేపథ్యంలో దానిపై చర్చించారు. డ్రగ్స్ నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లోనే ఇతర విభాగాల అధికారులతోనూ సీఎం సమీక్ష చేపట్టారు. రాబోయే వర్షాకాలానికి సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై చర్చించారు. పోలీస్, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, విద్యుత్, వాతావరణశాఖతో పాటు ఇతర విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలోనే టాప్

(మొదటి తరువాయి)

సాధించింది. గత పదేండ్లలో ఇప్పటి దాకా కూడా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఉపాధి కల్పన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా జరిగింది లేదు. ఈ దశాబ్ద కాలంలో జరిగిన ఉపాధి కల్పన గురించి తెలంగాణ యువతకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. నీళ్లు, నిధులు నియమకాలు ప్రతిపాదికన తెలంగాణ ఉద్యమం జరిగింది. కేసీఆర్ నాయకత్వంలో సాధించిన ప్రగతి, ఉపాధి కల్పన రంగంలో సాధించిన విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు.

నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యధేచ్ఛగా తెలంగాణకు రావాల్సిన ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో తీవ్రమైన వివక్ష, అన్యాయం జరిగింది. దాన్ని నిరసిస్తూ ఎన్నో సందర్భాల్లో కేసీఆర్ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు. హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా ప్రకటించడాన్ని నిరసిస్తూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఉమ్మడి ఏపీలో రాష్ట్రపతి ఉత్తర్వులను యధేచ్ఛగా, ఇష్టానుసారంగా నాటి ప్రభుత్వాలు తుంగలో తొక్కాయి. ఉత్తర్వులను ఉల్లంఘించాయి. జోనల్ సిస్టమ్‌లో ఉన్న ఓపెన్ కోటాను నాన్ లోకల్ కోటాగా అన్వయిస్తూ.. సమైక్య పాలకులు తెలంగాణ యువతకు తీవ్ర అన్యాయం చేశారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకత్వాన్ని సవాల్ చేస్తున్నాను. అటెండర్ నుంచి గ్రూప్ 1 ఆఫీసర్ దాకా 95 శాతం ఉద్యోగాలు స్థానిక పిల్లలకే ఇచ్చే రాష్ట్రం తెలంగాణ తప్ప మరొకటి ఉన్నదా..? ఒకవేళ ఉంటే తెలంగాణ యువతకు చెప్పాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకత్వాన్ని సవాల్ చేస్తున్నా. ఈ రెండు పార్టీలే 75 ఏండ్లు అధికారంలో ఉన్నాయి. 28రాష్ట్రాల్లో ఆయా పార్టీల ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రపతి, ప్రధానిని కలిసి కొత్త జోనల్ వ్యవస్థను తెచ్చాం. అటెండర్ నుంచి గ్రూప్-1 ఆఫీసర్ దాకా తెలంగాణ యువతకే ఉద్యోగాలు దక్కేలా 95 శాతం రిజర్వేషన్లు కల్పించాం. ఈ రిజర్వేషన్లు భారతదేశంలో ఎక్కడా లేవు. ఈ విషయాన్ని తెలంగాణ యువత, వారి తల్లిదండ్రులు గమనించాలి. ఇది కేసీఆర్ వల్లే సాధ్యమైంది. నిరుద్యోగుల బాధ, నియామకాల్లో వివక్ష చూసిన తర్వాత 95 శాతం రిజర్వేషన్లు కేసీఆర్ కల్పించారని కేటీఆర్ పేర్కొన్నారు. 2014 నుంచి 2023 డిసెంబర్ దాకా తొమ్మిదిన్నరేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. మా కంటే ముందు పదేండ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ హయాంలో 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లో మొత్తం కలిపి ఏపీపీఎస్సీ ద్వారా, ఇతర సంస్థల ద్వారా 24,086 ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే భర్తీ అయ్యాయి. అందులో తెలంగాణలో వాటా 42 శాతం అనుకుంటే.. తెలంగాణలోని పది జిల్లాలకు దక్కింది 10,080 ఉద్యోగాలు మాత్రమే అని కేటీఆర్ తెలిపారు.కేసీఆర్ హయాంలో 2 లక్షల 32 వేల 308 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది. అందులో 2 లక్షల 2 వేల 735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశాం.సాధించింది. గత పదేండ్లలో ఇప్పటి దాకా కూడా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఉపాధి కల్పన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా జరిగింది లేదు. ఈ దశాబ్ద కాలంలో జరిగిన ఉపాధి కల్పన గురించి తెలంగాణ యువతకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. నీళ్లు, నిధులు నియమకాలు ప్రతిపాదికన తెలంగాణ ఉద్యమం జరిగింది. కేసీఆర్ నాయకత్వంలో సాధించిన ప్రగతి, ఉపాధి కల్పన రంగంలో సాధించిన విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు.

నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యధేచ్ఛగా తెలంగాణకు రావాల్సిన ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో తీవ్రమైన వివక్ష, అన్యాయం జరిగింది.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం

(మొదటి తరువాయి)

4,61,806 మంది పట్టభద్ర ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 287007 మంది, మహిళలు 174794 మంది కాగా ఇతరులు ఐదుగురు ఉన్నారు. మూడు పార్టీలు ఈ స్థానంలో పాగా వేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. తీన్మార్ మల్లన్నను గెలిపించేందుకు కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. వరంగల్-నల్లగొండ- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను గెలవడం కాంగ్రెస్‌కు ఎంత ఆవశ్యకమో.. బీఆర్ఎస్‌కు కూడా అంతే అవసరం. అసలు ఈ ఎన్నిక పల్లా రాజేశ్వరరెడ్డి రాజీనామాతో వచ్చింది కాబట్టి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు గట్టిగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ తరఫున 12 జిల్లాల పరిధిలో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రచారం చేశారు. బీజేపీ తరఫున బరిలోకి దిగిన ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా ఏకంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలనే నినాదాన్ని రెండు పార్టీలు అందుకున్నాయి. కోచింగ్ సెంటర్ల నిర్వాహకుడిగా నిరుద్యోగులకు సుపరిచితుడైన పాలకూరి అశోక్ కుమార్, ఇటీవలే కాంగ్రెస్ నుంచి
సస్పెన్షన్ కు గురైన బక్క జడ్సన్ ప్రచారం చేశారు. మొత్తానికి ఎవరి వ్యూహాలు వాళ్లకున్నాయి. పెద్దల సభలో పై చేయి సాధించాలని మూడు పార్టీలు పంతం మీదున్నాయి. మరి పట్టభద్రుల తీర్పు ఎటు అన్నది చర్చగా మారింది. ఇకపోతే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా 48 గంటలపాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. పోలింగ్ జరగనున్న ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో బంద్ కానున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మే 27 సోమవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ మూసివేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరగని ప్రాంతంలో మాత్రం మద్యం దుకాణాలు తీసి ఉంటాయి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.కాగా మే 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. మరోవైపు జూన్ 4వ తేదీన కూడా తెలంగాణలో మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఇదే రోజు ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. మే 27వ తేదీ మంగళవారం రోజున జరిగే పోలింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు.

# కెసిఆర్, కెటిఆర్ లాంటి వారు వచ్చినా గెలుపును ఆపలేరు

(మొదటి తరువాయి)

ఆత్మీయ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న , జిల్లా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి భారీగా తరలి వచ్చిన ఓటర్లు ... తీన్మార్ మల్లన్నకు ఉద్యోగ,నిరుద్యోగ సంఘాలు మద్దతు పలికారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమన్నారు. రెండవ స్థానంలో బీజేపీ, బీఆర్ఎస్ ఉండేందుకు ఒకరికొకరు పోటీ పడుతున్నారని చెప్పారు. గత పది సంవత్సరాల్లో ప్రజల పక్షాన పోరాడుతున్నందుకు తనపై పెట్టని కేసులు లేవన్నారు. ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడానని చెప్పారు. ఇప్పుడు కొంతమంది తన ఓటమి కోసం శాయశక్తుల కృషి చేస్తున్నారని అన్నారు. తీన్మార్ మల్లన్న గెలిస్తే మళ్లీ ప్రజల పక్షాన పోరాడుతాడని ... మా బండారాలు బయటపడతాయని కోపంతో కొంతమంది వ్యతిరేకంగా పనిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం,ఎమ్మెల్యేలు, ప్రతిపక్షంలో ఉన్న చాలా మంది తీన్మార్ మల్లన్న ప్రజల మనిషి గెలవాలని కోరుకుంటున్నారని అన్నారు. అందరికంటే ముందుగా గ్రాడ్యుయేట్స్ ఓటర్ల దీవెనలు తనపై ఉన్నాయన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలో చేరానని.. మళ్ళీ సొంత పార్టీలోకి వచ్చానని.. దీన్ని కూడా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. తీన్మార్ మల్లన్న పై ఎలాంటి ఆరోపణలు చేయాలో తెలియక దిగజారి వ్యక్తిగత విమర్శలు చేయిస్తున్నారని మండిపడ్డారు. తన జీవితం మొత్తం ప్రజాసేవ కోసమే అంకితమని.. ఎక్కడ ప్రజలకు అన్యాయం జరిగినా తీన్మార్ మల్లన్న కొట్లాడుతూనే ఉంటాడని అన్నారు.

# ఈనెల 27న ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్

**-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల.**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఈనెల 27న ఉదయం 8 గంనుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ కు నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27 న శాసనమండలి ఉపఎన్నికకు జరిగే పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరు గా ఉండి ప్రైవేటు యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటు హక్కునువినియోగించుకునేందుకు గాను యాజమాన్యాలు ఆరోజు వారి ఉద్యోగులకు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం కానీ, లేదా వారు పని చేసే షిఫ్ట్ లను సవరించడం లేదా పనివేళల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఓటు హక్కువినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు . ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు, పారిశ్రమక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు

# పోలీస్ సిబ్బంది పిల్లలకు సన్మానం






**-ఇంటర్,పదవ తరగతి ఫలితాల్లో మెరిట్ సాధించిన పోలీస్ సిబ్బంది పిల్లలను అభినందించిన..**
**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన పోలీస్ సిబ్బంది యొక్క పిల్లలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా సత్కరించారు.జిల్లా పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో పని చేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పిల్లలు 35 మంది విద్యార్థినీ,విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులను అభ్యసించి మంచి ర్యాంకులను సాధించి తమ తల్లిదండ్రులకు,మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.పోలీస్ శాఖలో అహర్నిశలు ఎంతో కష్టపడి విధులు నిర్వర్తిస్తున్న తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని తెలిపారు.జీవితంలో నీతి,నిజాయితీ పట్టుదలతో సాధిస్తే సాధ్యం కానిది ఏదీ లేదని తెలియజేసారు.ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ చదివే దశలోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని అన్నారు.ఈ దశలో కష్టపడి చదివుకుని భవిష్యత్తులో మంచి స్థానానికి చేరుకొని తల్లిదండ్రులు గర్వపడేలా నడుచుకోవాలని సూచించారు.పోలీస్ కుటుంబం నుంచి వచ్చిన తాను కూడా తన తల్లిదండ్రుల కష్టం,కృషి వల్లనే కష్టపడి చదివానని తెలియజేసారు.ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరే వరకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెరిట్ సాధించిన పోలీస్ కుటుంబాల పిల్లలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎంటిఓ సుధాకర్,ఆర్ఐ హోమ్ గార్డ్స్ నరసింహారావు,ఆర్ఐ ట్రైనింగ్స్ నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కర్నె రవి కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలి...

**-యంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ పిలుపు.**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మే 27 వ తేదీన జరుగనున్న పట్టభద్రుల ఉప ఎన్నికల్లో హైకోర్టు అడ్వకేట్ కర్నె రవి కి సీరియల్ నెంబర్ 4 పై మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పట్టభద్రులందరకి పిలుపు నటిస్తున్నట్లు యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు. మే 24,25 తేదీలలో యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుల రాజకీయ క్లాసులు జరుగుతున్న సందర్భంగా చేసిన రాజకీయ, నిర్మాణ తీర్మానాలను రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మిర్యాలగూడ యాద్గిరి పల్లె గ్రామంలో పత్రిక విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. యంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ యస్ కే మాసూమ్ సంతాప సభ మే 29 వ తేదీన కుత్బుల్లాపూర్ గాంధి నగర్ లో నిర్వహించాలని బహుజన రాజ్యాధికారం కోసం ఏర్పడ్డ బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ను బలోపేతం చేసుకోవాలని, స్థానిక ఎన్నికల్లో బిసి లకు 42'/, రిజర్వేషన్ అమలు చేయాలని బి యల్ యఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్ లో మే30 న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు చేయూత పెన్షన్ తక్షణమే పెంచాలని, అన్ని రకాల ధాన్యానికి రూ 500 లు బోనస్ ఇవ్వాలని తక్షణమే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి ఇస్తానన్న రూ 12000 లు అమలు చేయాలని, కౌలు రైతులకు రైతు బంధు, ఇవ్వాలని, ఆటో డ్రైవర్లు కు సంవత్సరానికి ఇస్తానన్న రూ12,000 ఇవ్వాలని, రైతు ఋుణమాఫీ అమలు కు తక్షణమే విధివిధానాలు ప్రకటించి తక్షణమే అమలు చేయాలని, కౌలు రైతులకు సంవత్సరం నకు రూ 15, 000 అమలు చేయాలని, ఆర్ టి సి ని తక్షణమే ప్రభుత్వ రంగంలో విలీనం చేయాలని ఇంకా ఇతర అంశాలు జోడించి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని అందులో బాగంగా జూన్ 10 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల యం ఆర్ ఓ ఆఫీస్ ల ముందు ధర్నాలు చేయాలని ప్రజలు పెద్ద ఎత్తున కదిలి రావాలని యంసిపిఐయు రాష్ట్ర కమిటీ ప్రజలకు పిలుపు నిలుస్తున్నది అని గాదగోని రవి అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ ప్రజా సంఘాల నిర్మాణం పై బోధించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వస్కుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, నజీర్, మంద రవి, నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదక్క, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ, కుసుంబ బాపు రావు,మైదం శెట్టి రమేష్,మేత్రి రాజశేఖర్, గుండె బోయిన చంద్రయ్య అంగడి పుష్ప, మాస్ సావిత్రి, కర్ర రాజిరెడ్డి,మాలోతూ జబ్బర్ నాయక్ పాల్గోన్నారు

# బ్యాడ్మింటన్ క్రీడాకారునికి చెక్కు పంపిణీ..

**-క్లియోస్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో చెక్కు అందింజేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి..**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణానికి చెందిన వనమాల శశాంక్ ఈనెల 15 నుండి 18 వరకు గోవాలో నిర్వహించిన అండర్ 15 బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్లో ఆల్ ఇండియా విజేతగా నిలవడం జరిగింది.. వారికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ చేతుల మీదుగా 50,000 రూపాయలను శశాంక్ ప్రొఫెషనల్ కెరియర్ లో ముందుకు వెళ్లడానికి క్లియోస్పోర్ట్ వారు ఇవ్వటం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# ఘనంగా కోదండ రామాలయం మొదటి వార్షికోత్సవం...

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మండల పరిదిలోని కొత్తపేట గ్రామం నందు శ్రీ శ్రీ శ్రీ కోదండ రామలయం మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనవాత్ చిట్టిబాబు నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ బచ్చులక్ష్మి దేవమ్మ-సాయన్న, ఆవుల దేవేందర్ రెడ్డి, మెండే రాధ-శ్రీను, ఆలయనిర్మాణభూదాతలు సుదర్శన్ వెంకటేశ్వర్లు - అనురాధ, గ్రామ పార్టీ అద్యక్షులు సురె ఎల్లయ్య, 5జీ ఆవుల మల్లారెడ్డి, సమ్మిడి బిక్షం, చిత్తలూరి ఎల్లయ్య, గౌని రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డిని గెలిపించండి

**-ఎంపీ వద్ది రాజు రవిచంద్ర**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
శాసనమండలికి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటేసి గెలిపించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పట్టభద్రులను కోరారు.రాకేష్ రెడ్డికి పెద్దల సభ శాసనమండలికి ఎన్నిక కావడానికి అవసరమైన అన్ని అర్హతలు ఉన్నాయన్నారు.ఆయన దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఒకటిగా పేరొందిన బిట్స్ పిలానీలో చదివిన గోల్డ్ మెడలిస్ట్ అని, అమెరికాలో మంచి వేతనం పొందుతున్న ఉద్యోగాన్ని వదులుకుని ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహానేత కేసీఆర్ 10ఏళ్ల సుపరిపాలనలో సుమారు 2లక్షల ప్రభుత్వోద్యోగాలిచ్చారని, ఐటీ,ఫార్మా,టెక్స్ టైల్స్,ఎయిరోస్పేస్ తదితర రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివచ్చాయని, 9లక్షల మందికి ఉద్యోగాలు లభించాయని వివరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం "ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ"గా ముందుకు సాగిందని,73%పీఆర్సీ ఫిట్ మెంట్ ఇచ్చిన విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలు నెలకొల్పి అన్ని వర్గాల వారికి ఇంగ్లీష్ మీడియం లో నాణ్యమైన ఉచిత విద్యను అందించడం, విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించేందుకు 20లక్షల రూపాయలు ఉచితంగా అందజేయడం జరిగిందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని యువకుడు ,విద్యావంతుడు, గుణవంతుడు,ఉత్సాహవంతుడు,వక్త,ప్రజల పక్షాన శాసనమండలి లోపల, బయట పోరాడే శక్తి గల రాకేష్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా ఎంపీ రవిచంద్ర పట్టభద్రులను కోరారు.బ్యాలెట్ పేపర్ పై సీరియల్ నంబర్ 3 రాకేష్ రెడ్డి పేరు ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు 1వేసి బీఆర్ఎస్ అభ్యర్థికి ఘన విజయం చేకూర్చాల్సిందిగా ఎంపీ రవిచంద్ర పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల కోసం నిరంతరం పోరాడి వ్యక్తి శక్తి తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**-జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్.....**



తరంగాలు /సంగెం

గీసుగొండ మండలం ప్రజలు,నిరుద్యోగుల సమస్యల కోసం పోరాటం చేస్తే ప్రభుత్వం జైల్లో పెట్టిన కూడా జైలు జీవితాన్ని గడిపి ఎన్నడూ ప్రశ్నించడం ఆపలే ఇలాంటి పోరాట యోధుడైన తీన్మార్ మల్లన్నను ఈ నెల 27న నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పట్టభద్రులను జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్ కోరారు తీన్మార్ మల్లన్న ఈ సమాజంలో ప్రజలను నిరుద్యోగులను రాజకీయంగా చైతన్యవంతం చేసినటువంటి వ్యక్తి తీన్మార్ మల్లన్న ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం ప్రజల పక్షాన పోరాడిన పోరాడుతున్న మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి ఇలాంటి వ్యక్తి శక్తి చట్టసభల్లో ఉంటే నిరుద్యోగుల సమస్యలు ప్రజల సమస్యలు అన్నిటిపై పోరాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తాడని అందుకోసం గెలిపించాలని పట్టబద్దులను కోరారు.

# ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూర అశోక్ కుమార్ ని గెలిపించండి

**- బిసివై పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గం ఇంచార్జ్ బొడ్డు వెంకన్న యాదవ్**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

నల్గొండ, వరంగల్ మరియు ఖమ్మం పట్టభద్రుల ఎన్నికలు సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలబడినందుకు గాను వారికి భారత చైతన్య యువజన పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాము.అని మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకన్న యాదవ్ తెలిపారు

# రైతులకు నకిలీ విత్తనాల పట్ల అవగాహన కార్యక్రమం...



తరంగాలు/కేసముద్రం/

శనివారం కల్వల గాంధీపురం గ్రామాలలో రైతులకు నకిలీ విత్తనాల గురించి అవగాహన కార్యక్రమం ఏఈఓ మేఘన అధ్యక్షతన జరిగింది. రైతులకు మంచి రకాల విత్తనాలు వేసుకోవాలని లైసెన్స్ గల షాపులో విత్తనాలు కొనుక్కోవాలని విత్తనాలు కొనేటప్పుడు బిల్లు మరియు లాట్ నెంబరు రేటు ఉండాలని బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని ఆ బిల్లు పంటకాలం అయిపోయే వరకు దగ్గర ఉంచుకోవాలని సూచించారు గ్రామాలలో కానీ ఎక్కడైనా లూస్ గింజలు తీసుకోవద్దని సూచించారు. మరియు రైతులకు జిలుగు అందుబాటులో ఉన్నదని రైతు బీమా గాని రైతుబంధు గాని వారు ఉన్నచో సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో గండి శ్రీనివాస్ చింతలూరి రమేష్ పాల శ్రీనివాస్ దొరికిన రామ్ నర్సయ్య చీకటి సతీష్ ఆకుల సుధాకర్ పూనా మురళి వాసు దేవేందర్ రెడ్డి బొగ్గుల చంద్రం బద్రులాల్ సింగ్ తెలుగు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య, మాజీ సర్పంచ్ అర్జుల మంగా తిరుపతి రెడ్డి, రాకేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**-ఖమ్మం ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వి పి గౌతం**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల కోసం స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ తనిఖీ చేశారు. రూట్ల వారిగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి ఏర్పాటుచేసిన టేబుళ్ళు, టేబుళ్లపై పోలింగ్ కేంద్రాల సంఖ్య, పోలింగ్ సిబ్బందికి చేపట్టాల్సిన వసతుల గురించి అధికారులకు సూచనలు చేశారు. రూట్ అధికారులు, పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఉదయమే వచ్చేలా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది, పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లుటకు బస్సులు, జిపిఎస్ ట్రాక్ సిస్టంతో సిద్ధంచేసి, సమయానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ చేయాలన్నారు. జంబో బాక్సులకు క్లాత్ కవర్ లు సిద్ధం చేయాలన్నారు. జంబో బాక్సులు, పోలింగ్ సామాగ్రి రవాణాకై హమాలీల ఏర్పాటు చేయాలన్నారు. సెక్టార్ అధికారుల వాహనాలు జిపిఎస్ సిస్టం తో సిద్ధం చేయాలన్నారు. బ్యాలెట్ బాక్సుల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఓటరును ఫ్రిస్కింగ్ చేసి లోనికి పంపాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రూట్ మ్యాప్ ను పోలీస్ శాఖకు షేర్ చేసి, భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద రెండో విడత శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుండి పోలింగ్ పిదప ఎన్నికల సామాగ్రి చేరే వరకు భద్రతకు ఎస్ఆర్అండ్ బిజీ ఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూం ను కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సుల రవాణాకు భద్రతాపరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. వర్ష సూచన దృష్ట్యా సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, ఆర్టీవో ఆఫ్రీన్ సిద్దిఖీ, జీఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, డిఇఓ సోమశేఖరశర్మ, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎసిపిలు రమణ మూర్తి, శ్రీనివాసులు, డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల ప్రారంభం నాటికి పనులన్నీ పూర్తి చేయాలి.





**-వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ**

తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన, పాఠశాల అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలకు నిధులను కేటాయించడం జరిగిందని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకట రమణ తెలిపారు. శనివారం మండలంలోని ఇల్లందలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు చేపడుతున్న నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించారు. ముందుగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో వెంకటరమణ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల పునర్ ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు మౌలిక వసతుల కల్పన, పాఠశాల అభివృద్ధి పనులన్నీ సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. ఈ సందర్భనలో సెర్ప్ సిసి గోలి కొమురయ్య ,పంచాయతీ కార్యదర్శి రామారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు ఎండి జహీరా భాను ,తుళ్ల శ్రావణి తదితరులు ఉన్నారు.

# మీ సేవకుడినయ్యేందుకు ఒక అవకాశాన్నివ్వండి మేదావులారా...

**-వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు మరియు సామాజిక నాయకుడు -తాడిశెట్టి క్రాంతి కుమార్**



తరంగాలు/తొర్రూరు

వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ తెలంగాణ ఉద్యమకారుడు మరియు సామాజిక నాయకుడు తాడిశెట్టి క్రాంతి కుమార్ ని గెలిపించండి హన్మకొండ జిల్లా జె.ఎ.సి. కన్వీనర్ జల సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు తెలంగాణ కోసం కష్టపడ్డాడిని... నష్టపోయినోడిని ... మీలాంటి సామాన్యుడిని... మీ సేవకుడినయ్యేందుకు ఒక అవకాశాన్నివ్వండి మేదావులారా... పట్టభద్రుల సమస్యల పరిష్కారమే నా ప్రధాన ఎజెండాగా పని చేస్తాను. మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో శనివారం రోజు వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా స్వతంత్ర అభ్యర్థి తాడిశెట్టి క్రాంతి కుమార్ పుట్టబుద్రులను కలిసి తమ అమూల్యమైన ఓటును బ్యాలెట్ సీరియల్ నెంబర్ 33 మీద మొదటి ప్రాధాన్యత ఓటు వేయగలరని అభ్యర్థించారు. వరంగల్ - ఖమ్మం - నల్గొండ జిల్లాలో జాతీయ విద్యా సంస్థల ఏర్పాటుకి కృషి చేస్తాను (IIT, IIM, ఇతర). ం వరంగల్ -ఖమ్మం - నల్గొండ మూడు జిల్లాలలో అవసరమైన ప్రతి చోట కొత్తగా ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల ఏర్పాటుకి ప్రయత్నిస్తాను. ం ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల హెల్త్ కార్డు తో పాటు ప్రభుత్వ పథకాలను ప్రత్యేకంగా వర్తింపజేయటానికి కృషి చేస్తాను. ం 2017 కంటే ముందు విద్వాన్ పూర్తి చేసిన వారిని పరిగణలోకి తీసుకునేలా కృషి చేస్తా. విద్వాన్ బాధితులకు న్యాయం జరిగేలా పోరాడుతాను.ఈ కార్యక్రమంలో రాయిశెట్టి వెంకన్న, పెరుమాండ్ల రవి, తేరాల సొమ్మన్న, కిన్నెర యాకయ్య, మంకాల మల్లేష్, వీరసోములు, లక్ష్మణ్, యాకేందర్, బాలాజీ, రాజశేఖర్, మురళీ, చంటి మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ ని గెలిపించండి

**-ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లయ్య మహారాజ్**



తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి

ఓ పట్టభద్రుడా ఆలోచించి నిర్ణయం తీసుకో.నువ్వు వేసే ఓటు ప్రభుత్వాన్ని నిలదీసేలా ఉండాలి.ఖద్దరు కరెన్సీ రాజకీయాలు మనకు వద్దు.నిరుద్యోగుల ఉద్యోగుల గుండె చప్పుడు విన్న ప్రశ్నించే గొంతు కావాలి తీన్మార్ మల్లన్న కి ఓటు వేస్తే అదే ప్రభుత్వంలో ఉన్న తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని ఎలా నిలదీస్తాడు గుర్తుంచుకో గత ప్రభుత్వంలో అధికార పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఒక్కసారైనా నిరుద్యోగుల కోసం మాట్లాడలేదు గుర్తుపెట్టుకోండి అదే తప్పు మళ్ళీ చేయకండి మనము వెయ్యిబోయే ఓటు ప్రభుత్వాన్ని నిలదీసేలా ఉండాలి మనకి ఉద్యోగాలు రావాలన్నా మన ఉద్యోగాల కోసం కొట్లాడి ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా లిబరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ కే ఉంది నిరుద్యోగులు, ఉద్యోగుల తరపునప్రశ్నించే గొంతు, మరుగున పడిన చరిత్రని మళ్లీ మన మెదలలోకి ఎక్కిస్తున్న నాయకుడు బరిగేల దుర్గ ప్రసాద్ మహారాజ్ ఓటు అనే ఒక ఆయుధంతో అగ్రకుల బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి ప్రశ్నించే గొంతుకి ప్రాణం పోద్దాం. చట్టసభలో మన గొంతు వినిపిద్దాం

# మిర్యాలగూడ లో 43 క్వింటాల రేషన్ బియ్యం స్వాధీనం

**-పిడియస్ రవాణా చేస్తే చర్యలు తప్పవు**
**-మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్**



తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేసే కఠినచర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరేష్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ఉట్లపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 43 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడులునిర్వహించామని పేర్కొన్నారు.బొల్లెద్దు పాపయ్య తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న వారి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముకొనుటకు తన నివాసంలో 43 క్వింటాల బియ్యాన్ని నిల్వఉంచుకున్నట్లు పేర్కొన్నారు.ఆర్.ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ లు ఉన్నారు.

# పారు వేటకు బయలుదేరిన ఉగ్ర నరసింహుడు



తరంగాలు /నర్సింహులపేట
మండల కేంద్రంలోని నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పారు వేట (బండ్లు తిరుగుడు) కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు తమ ఎడ్ల బండ్లను అందంగా అలంకరించి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వాటితోపాటు ద్విచక్ర, ఆటో, కారు, ట్రాక్టర్లు కూడా తిరిగాయి. శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మేళతాళాల నడుమ ఊరేగుతూ అర్చకులు పూజలు చేయగా ఎడ్లబండ్లు, వాహనాలు చుట్టూ ప్రదక్షిణలు చేసి తిరిగి ఇళ్లకు చేరుకున్నాయి. అక్కడి నుండి మంగళవాయిద్యాల నడుమ విధి వీధినా చెంచుల నృత్యాలతో తిరుగుతూ వస్తుండగా భక్తులు మంగళ హారతులతో స్వామికి స్వాగతం పలికారు. నరసింహ స్వామి పారువేటసందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు తాకిడి అధికం అయిది. దేవాలయంలో ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూకల గౌతమ్ రెడ్డి, యోగానంద లక్ష్మీనరసింహస్వామి సేవా సమితి సభ్యులు బండి రమేష్, ఏరా నాగి కిషోర్, సమ్మెట ప్రభాకర్ గౌడ్, దాస రోజు శేషు కుమార్, కొండ్రెడ్డి కర్ణాకర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, యాకుబ్ రెడ్డి, ఇమ్మడి నవేష్, కడుదుల సమ్మయ్య, కొంపెల్లి నరేష్,వీరు నాయక్,పోచారం వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డి ని గెలిపించండి

**-కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే రాకేష్ రెడ్డిని శాసన మండలికి పంపాలి...**
**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...**




తరంగాలు ప్రతినిధి/రాయపర్తి
రాయపర్తి మండలం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ముఖ్య నాయకులు, ఇంచార్జి లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , నియోజకవర్గ పార్టీ ఇంచార్జి లు రసమయి బాల కిషన్, చెల్మడ లక్ష్మి నరసింహ రావు హాజరైనారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అంటే పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డిని మీరు గెలిపించాలనారు. మీ తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, నిలదీస్తూ, నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డిని గెలిపించి శాసన మండలికి పంపిద్దామన్నారు.సౌమ్యుడు, యువకుడు, ఉత్సాహవంతుడు, చదువుకున్న అభ్యర్థి, ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నవాడు, క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకుడు రాకేశ్ రెడ్డి అన్నారు.ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు రాకేశ్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు , మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహ నాయక్,ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశీ నాథం,పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటమ్మ భౌతిక దేహానికి నివాళులర్పించిన...

**-డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు..**



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట
ఐనవోలు గ్రామానికి చెందిన అలగనూరి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వెంకటమ్మ పార్థవదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డిని గెలుపుకోసం ప్రచారం



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట
వర్ధన్నపేట మండలం బండౌతపురం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ మరుపట్ల సురేష్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికీ వెళ్లి బిఆర్ఎస్ ఎంఎల్సి అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య ,మండల యూత్ అధ్యక్షుడు చందర్ రావు,మాజీ ఎంపీపీ నూనె బిక్షపతి, మారపెల్లి వంశి,మహేష్ భతుర,లింగ బత్తిని బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.


# శేషగిరిరావు గౌడ్ ను గెలిపించాలి.

**-మోకుదెబ్బ రమేష్ గౌడ్ ...**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రజా గొంతుక లాంటి సుప్రీంకోర్టు న్యాయవాది ఈద శేషగిరిరావు గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పిలుపుని చ్చారు. నల్గొండ, ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శేషగిరి రావు గౌడ్ ను గెలిపించాలని కోరుతూ నర్సంపేట మండలం లోని ఇటుకా లపల్లి, మహేశ్వరం, లక్నెపల్లి, గురిజాల గ్రామాలలో శనివారం మోకుదెబ్బ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం పట్టభద్రులకు కల్పించిన హక్కులు, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పొందాలంటే చట్ట సభలో నిలదీసే సత్తా గల విద్యా వేత్త శేషగిరి రావు గౌడ్ మాత్రమే అన్నారు. ఉన్నత విద్యావంతుడైన అభ్యర్థిని చట్ట సభకు పంపినప్పుడే పట్ట భద్రులకు సరైన న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణా రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని శేషగిరి రావు గౌడ్ లాంటి వ్యక్తులకు చట్ట సభలకు పంపాల్సిన అవసరం విద్యావంతులయిన పట్టబద్రులు ముందుండాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన అగ్రకుల వ్యక్తులను కలుపుకొని పోవాల్సిన అవసరం ఎంతయినా ఉండన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుటకు, జనాభా దామాషా ప్రకారం మనమేంతో మనకంత వాటా అనే నినాదంతో పోరాటం చేస్తున్న ఈద శేషగిరి రావు గౌడ్ కు వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం నుండి సీరియల్ నెంబర్ 12 కు ప్రథమ ప్రధాన్యత ఓటు వేసి గెలిపిచాలని, లేని పక్షంలో 2 వ ప్రాదాన్యత ఓటు ఐనా వేయాలని రమేష్ గౌడ్ పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, మండల కమిటీ ఉపాధ్యక్షులు గోడిశాల అశోక్ గౌడ్, గుండెబోయిన కిరణ్ సాగర్ గౌడ్, లక్నెపల్లి గౌడ సంఘం అధ్యక్షులు మద్ద సురేష్ గౌడ్, పరాచికపు రమేష్, దార దిలీప్, గన్న రాజేష్, ఐలోని ప్రశాంత్, ఆరెపల్లి సాయికుమార్, సూత్రపు కళ్యాణ్, ఏమ్ము కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



తరంగాలు ప్రతినిధి/ములుగు
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన దేశిని రాజు గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ రాజు గౌడ్ ను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాజు గౌడ్ కు ఎక్సయిస్ శాఖ , బీసీ. కార్పొరేషన్ నుండి ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చుల కొరకు దరఖాస్తు చేయడం జరుగుతుందన్నారు. గత ఆరు నెలలుగా గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించాలని, కార్పొరేషన్ కు 500 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజు గౌడ్ ను పరామర్శించిన వారిలో తిప్పని రవీందర్ గౌడ్, నేరెళ్ల రమేష్, గాజర్ల భద్రయ్య, పోలుదాసరి బిక్షపతి, గాజర్ల సారంగపాణి, గాజర్ల అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# బాధితురాలికి బియ్యం,నిత్యవసర సరుకులు పంపిణీ

**-కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు అందజేత...**




తరంగాలు ప్రతినిధి/ వరంగల్
ఐనవోలు మండలం పున్నెల్ గ్రామానికి చెందిన కొమురవెల్లి విజయలక్ష్మి ( దివ్యాంగురాలు ) గత కొంతకాలంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది. విజయలక్ష్మి కి భర్త , తల్లిదండ్రులు చనిపోవడం , పిల్లలు కూడా లేకపోవడం. సొంత ఇల్లు కూడా లేదు. ఇటీవల కాలంలో కాలు , చెయ్యి విరగడం జరిగింది. బొల్లికుంట గ్రామానికి చెందిన దేవర రాజు ద్వారా ఆర్థిక సమస్యతో బాధపడుతున్న విజయలక్ష్మి కి బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) తన పుట్టినరోజు సందర్భంగా 25కేజీల బియ్యం , 10 రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. నా పుట్టినరోజు సందర్భంగా ఈ అవకాశం కల్పించిన బొల్లికుంట గ్రామానికి చెందిన దేవర రాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ ఇన్ఫర్మేషన్ కాలనీ లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**తరంగాలు-ఎల్బీనగర్**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి నేడు డివిజన్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీ లో పర్యటించి కాలనీ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో సిసి రోడ్ సదుపాయం లేకపోవడంతో వర్షాలు పడిన ప్రతిసారి గుంతలు ఏర్పడి వాహనదారులకు కాలనీ వాసులకి ఇబ్బందికరంగా తెలపడంతో, స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ రావడం వలన డివిజన్ లోని పలు అభివృద్ధి పనుల్లో కొంత ఆలస్యం జరుగుతుందని , అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఇన్ఫర్మేషన్ కాలనీలో నూతన సిసి రోడ్ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉపాధి నిమిత్తం ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాల ఏర్పాటు.





**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష వెల్లడి**

**తరంగాలు-జగిత్యాల**
తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్ పిల్లలకు అందించే యూనిఫాం (ఏక రూప దుస్తుల) కుట్టు కేంద్రాల ద్వారా ఎస్.జి. హెచ్. మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ ప్రారంభించడం జరిగిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. శనివారం విద్యానగర్, తీన్ ఖని చౌరస్తాలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని(స్కూల్ యనిఫాం కుట్టు మిషన్ కేంద్రాలను) జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భాగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ పిల్లలకు అందించే యూనిఫాంలను కుట్టే బాధ్యతను ఈ సంవత్సరం మహిళా సంఘ సభ్యులకు అప్పగించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. స్కూల్ ప్రారంభించే సమయానికి ముందుగానే, యూనిఫాం లు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, అవసరమైతే ఒక రోజులో రెండు షిఫ్ట్ లు పని జరిగేలా సభ్యులను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎస్. జి. హెచ్ మహిళలకు మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. గ్రామీణ మండలాల యూనిఫాంల సంఖ్య 1,20,822, పట్టణ పరిధిలో గల యూనిఫాంల సంఖ్య 40,941 అని మొత్తం జిల్లాలో మొత్తం యూనిఫాం ల సంఖ్య 1,61,763 అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, మెప్మా ఏ. ఓ. శ్రీనివాస్, డి.యం. సి. సునీత, టి. యం. సి. రజిత, సి. ఓ. రాధ,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా వైద్య శాఖా అధికారినిరి వెంటనే సస్పెండ్ చేయాలి.

**-ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాయితి శంకర్ డిమాండ్**



**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు**
జగిత్యాల జిల్లాలో 104 అంబులెన్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న కొప్పుల రాజ్ కుమార్ మరణానికి కారణమైన జగిత్యాల జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాయితి శంకర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 104 అంబులెన్స్ డ్రైవర్ కొప్పుల రాజ్ కుమార్ డిఎమ్ అండ్ హెచ్ ఓ వేధింపులు భరించలేక శుక్రవారం విధులు నిర్వహిస్తు గుండె పోటు తో మరణించగా శనివారం మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని 104 సిబ్బంది తో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా రాజ్ కుమార్ ను పుప్పాల శ్రీధర్ వేధిస్తూ చేయకూడని పనులు చేయిస్తూ డ్రైవర్ వృత్తి కాకుండా బాత్రూంలు టాయిలెట్లు క్లీన్ చేయిస్తూ అతడిని తీవ్ర ఒత్తిడికి గురి చేశాడని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. ఈ పనులు చేయకుంటే మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడని రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ముందు వారి గోడును తెలిపారన్నారు. కుల వివక్ష చూపించి దళిత ఉద్యోగి చావుకు కారణమైన జగిత్యాల డిఎంహెచ్ పుప్పాల శ్రీధర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులను కోరారు. లేని ఎడల రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాయితి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి మెట్టు దాస్ ,ప్రధాన కార్యదర్శి ఎనుగంటి రాజేష్, 104 అంబులెన్స్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు యాస్వాల ప్రకాష్,జిల్లా అధ్యక్షుడు నక్క శేఖర్ , భాస్కర్, సరిత,సైపోద్దిన్, హేమలత, శ్రీలత, లీల, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**తరంగాలు-జగిత్యాల టౌన్/**
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం నాడు వరంగల్ జిల్లాలోని ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కూమార్ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.

## అక్రమ నిర్మాణాలు ఆపివేయాలి -సిపిఐ



**తరంగాలు-సైదాబాద్**
సింగరేణి కాలనీలో రౌద్రీ సొసైటీ వారు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను ఆపివేయాలని సైదాబాద్ మండల తహశీల్దార్ జయశ్రీ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ ,డీవిజన్ కార్యదర్శి షేక్ మహమూద్ , కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు యన్. దాస్, సీపీఐ నాయకులు దశరథ్ నాయక్, పంథు నాయక్, వంశీ,సుకూర్ పాషా, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి.





**ఎల్బీనగర్- తరంగాలు**
గ్రామపంచాయతీ మున్సిపల్ జిహెచ్ఎంసి రాష్ట్ర క్లాసుల మూడు రోజులు క్లాసులో ముగిసిన సందర్భంగా జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ జిహెచ్ఎంసి మున్సిపల్ గ్రామపంచాయతీ లో పని చేస్తే పర్మినెంట్ చేయాలని రామ్ కి ఇతర సంస్థలతో చేసుకున్న ఒప్పందన రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కొత్త పిఆర్సి అమలు చేయాలని జూన్ 5 నుండి 10 వరకు అన్ని జిల్లా జనరల్ బాడీ లో సదస్సు జరపాలి జూన్ 11 నుండి 15 వరకు జిహెచ్ఎంసి మున్సిపల్ గ్రామపంచాయతీలో పనిచేసిన ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ వర్కర్ల వివరాలు అన్ని సేకరించాలని. తరువాత అన్ని రంగాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మిట్ చేయాలని వారికున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వాలి జూన్ 26 నుండి 27 వరకు జిహెచ్ఎంసి మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలి. జులై నెల మొదటి వారంలో హలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని. మరియు మొన్న కుద్బుల్లాపూర్ లో పారిశుద్ధ్య కార్మికులపై అక్కడ ఉన్న %వాఖీూా% సూపర్వైజర్ కిషన్ అనే వ్యక్తి ఆగాహిత్యానికి పాల్పడడం జరిగింది. అతను పైన జిహెచ్ఎంసి. పోలీస్. అధికారులు పరమైన చర్యలు తీసుకొని. జైలుకు పంపి ఉద్యోగం నుంచి తొలగించాలి. అన్యాయం జరిగిన మహిళా కార్మికురాలికి న్యాయం చేయాలి. ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. %జ×ఖ% రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ రుద్ర కుమార్ .దేవేందర్ . ఎం శ్రావణ్ కుమార్. సిఐటియు జిల్లా కమిటీ పెంటయ్య. సత్యం. అరుణ్ .భాగ్యమ్మ .నరసింహ .తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలను చేపట్టాలి

**-ఎంఏ ఖాదర్ పాష**



**తరంగాలు-వనపర్తి**
వేసవి సెలవులు ముగిసే లోపే రాష్ట్రంలోని ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాష ఒక ప్రకటనలో కోరారు. మన రాష్ట్రంలోని ఉద్యోగాలు అందరికీ మేలు చేయాలని కోరారు. గత ఆరు సంవత్సరాల క్రితం 2018లో ఉద్యోగులు బదిలీలు జరిగాయని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరగవలసిన సాధారణ ప్రక్రియలను గత ప్రభుత్వం చేపట్టలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య సంవత్సరానికి ఇబ్బంది కాకుండా బదిలీలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈసీ అనుమతితో వెంటనే రాష్ట్ర ఉద్యోగుల బదిలీలు తక్షణమే చేపట్టాలని, లేని పక్షంలో ఉద్యోగ సంఘాలతో కలిసి తగు కార్యాచరణ ప్రకటిస్తామని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన.




**తరంగాలు-కోడేరు**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2003-04 సంవత్సరలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం అదే పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నరు. ఆనాడు పాఠశాలలో అందరు కలిసి చదువుకున్న తీపి గుర్తులను మరోసారి జ్ఞాపకం చేసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయలను, మురళి మోహన్, అరుణ, అరుణదేవి పాపలు రాయుడు, సుధాకర్రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, విష్ణు, అనంత రామిరెడ్డి, చలపతి రావు దొరస్వామి, వారిని ఆహ్వానించి వారిని శాలువాతో పూల మాలతో సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమ ఏర్పాటుకు నాటి విద్యార్థులు చొప్పరి ఆంజనేయులు, వెంకటేష్, మల్లేష్, సాయిబాబు, రాజమౌళి, రమేష్, మంత్రాలయ్య జర్నలిస్ట్, సత్యనారాయణ, మానవపాడు, గోపాల్ పుట్ట రామ్, స్వాతి, శ్రీవాణి, సంతోషి, అనిత, జ్యోతి, శివలిలా, పుష్పవతి, పద్మ, సునీత, తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

# గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు ఖాయం

### -మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్



**తరంగాలు-వలిగొండ**

టభారతీయ జనతా పార్టీ ఉమ్మడి నల్గొండ -ఖమ్మం -వరంగల్ పట్టబదుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం వలిగొండ మండల కేంద్రంలో మరియు వెలువర్తి, పైల్వాన్ పురం గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను కలసి మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థి గుజ్జుల ప్రేమెంధర్ రెడ్డి కి ఓటు ను వేసి గెలిపించాలని కోరుతూ ఓటును అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అసెంబ్లీ ఇన్చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సుభాష్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శులు నందికొండ గీతారెడ్డి, లక్ష్మి దశరథ , మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, మారోజు అనిల్ కుమార్, లోడే లింగస్వామి, మండల ఉప అధ్యక్షులు గంగధారీ దయాకర్, డోగిపర్థీ సంతోష్, మండల కార్యదర్శి మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, బి జె వై ఎమ్ మండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి, సామ వినోద్ రెడ్డి, కీర్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించండి

### -కొణతం చిన్న వెంకటరెడ్డి



**తరంగాలు-నేరేడుచర్ల**

వరంగల్- నల్గొండ- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులు డిప్లొమా ప్రభుత్వ ఉద్యోగస్తులను కలిసి శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, సిపిఎం నాయకులు పారేపల్లి శేఖర్, సిపిఐ ధనుంజయ నాయుడు, టిడిపి నాయకుడు ఇంజమూరి వెంకటయ్య ల ఆధ్వర్యంలో చివరి రోజు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రణపంగ నాగయ్య, సిపిఎం పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ తాళ్ల సురేష్ రెడ్డి, దేవలపల్లి శంకరాచారి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ శ్రీనివాస్, కట్టా గణేష్ రెడ్డి, చారకొండ శ్రీనివాస్, ఎస్టి సెల్ అధ్యక్షులు పాండు నాయక్, మాజీ సర్పంచ్ చింత మల్ల సైదులు, సైదా నాయక్, పొన్నం సుఖేందర్ గౌడ్, గజ్జల కోటేశ్వరరావు, నీలా రామ్మూర్తి, ప్రతాప్, రజాక్, అమరారపు ఇంజమురి గణేష్, కార్తీక్, మచ్చ వెంకన్న, శ్రీను, వెంకన్న, మచ్చ రవి, నాగరాజు, బంగారు బాబు, చిలక రాజు శీను, నీల రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సిపిఐ, టిడిపి పార్టీలనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులలో మహిళలు భాగస్వాములు కావాలి





### -కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**వికారాబాద్ -తరంగాలు**

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనుల్లో మహిళలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ మున్సిపల్, మండల పరిధిలోని కొంపల్లి, రామయ్య గూడ , కొటాలగూడ, కామారెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకై బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో చేపట్టే వివిధ పనులకు అంచనాల మేరకు కొంత నిధులను ముందుగానే చెల్లించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పాఠశాలల్లో చేపట్టే పనులు నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉండాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నీటి సౌకర్యం, టాయిలెట్స్ నిర్మాణాలు, మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా చేపట్టాలని ఆయన తెలిపారు. వర్షాలు కురిసే సమయాల్లో లీకేజీలు ఉంటే అలాంటి వాటిని సరి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**నూతన పాఠశాల భవనాలుగా తీర్చిదిద్దాలి జిల్లా కలెక్టర్**

అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ పాఠశాలల్లో కావలసిన పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యవసరమైన పనులను గుర్తించి వాటిని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తలుపులు, కిటికీలు, గోడల పగుళ్లు, సీలింగ్ పనులు వంటివి చేపట్టి కొత్త పాఠశాల భవనాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.

**కొటాలగూడ బేష్**

కొటాలగూడ పాఠశాలలో చేపడుతున్న పనులు కలెక్టర్ పరిశీలించిన అనంతరం పనులు నాణ్యతగా ఉన్నాయని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శాంతాబాయి, పనులు చేపడుతున్న బాల్ రెడ్డిలను కలెక్టర్ అభినందించారు. ఇంకా పాఠశాలలో చిన్న చిన్న పనులను చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి కలెక్టర్ ఉంచారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా వికారాబాద్ మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈఓ సుధీర్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఎంపీడీఓ వినయ్ కుమార్, మండల విద్యాధికారి బాబు సింగ్, ఏ పీ ఓ నాగరాజు, కొంపల్లి హెచ్ఎం వెంకట్ రెడ్డి, కామారెడ్డి హెచ్ఎం మౌనిక, కొటాలగూడ హెచ్ఎం వెంకట్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాటశాలల చైర్మన్లు రహిమ బేగం, స్వరూప, శాంతాబాయి, సుజాత లతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లింగాల లో విత్తన దుకణాలను తనిఖీ

### -ఎస్ఐ-జగన్మోహన్, ఏవో-నాగార్జున రెడ్డి.





**తరంగాలు నాగర్ కర్నూల్మే**

వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ ల ఆధ్వర్యంలో శనివారం లింగాల లో విత్తన దుకణాలను లింగాల ఎస్ఐ-జగన్మోహన్, ఏవో-నాగార్జున రెడ్డి లు తనిఖీ చేశారు. రైతులకు లైసెన్స్ ఉన్న డీలర్లు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మకాలు చేయాలని, రికార్డ్ లు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు రశీదులు తప్పకుండా ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించడం జరిగింది. ఎవరైనా గ్రామాలలో లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మితే సమాచారం ఇవ్వాలని తెలియజేయడమైనది. వీరి వెంట కానిస్టేబుల్ బాలరాజు ఏ ఈ ఓ తదితరులు పాల్గొన్నారు.

# పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయానికి వాటర్ ట్యాంక్ వితరణ




**తరంగాలు-నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 500 లీటర్ల వాటర్ ట్యాంక్ ను నాగర్ కర్నూల్ పాత రవితేజ పాఠశాల వెనక ఉన్న శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయానికి ముఖ్య అతిధి మాజీ గవర్నర్ రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేసారు. ముఖ్య అతిధిగా హాజరైన మాజీ గవర్నర్ రాధాకృష్ణ మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో ఇటీవల ప్రతిష్టించబడిన పంచాయతన శివలింగమునకు భక్తులు చేసే అభిషేకం నీటి నిల్వ కోసం ఆలయ అర్చకులు అజయ్ శర్మ కోరిక మేరకు ట్యాంక్ ను అందజేశామని, దేవాలయాలు, పాఠశాలలు ఇంకా ప్రజల సేవ కోసం పనిచేస్తున్న ఏ ఇతర సంస్థ కయినా వాటర్ ట్యాంక్స్ అవసరం ఉంటే లయన్స్ క్లబ్ సభ్యులను సంప్రదించాలని, ఇది నిరంతర సేవా కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ గవర్నర్ రాధా కృష్ణ తో పాటు మాజీ అధ్యక్షులు దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, తెప్ప శ్రీను లు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లో రాత్రి 10 దాటినా ఆగని మద్యం అమ్మకాలు

### -ప్రభుత్వ నిబంధనలు బేఖాతార్! -ఎలక్షన్ కోడ్ వైన్ షాపులకు వర్తించవా..?



**నేరేడుచర్ల -తరంగాలు**

నేరేడుచర్ల పట్టణంలో గల వైన్ షాపులకు హద్దు అదుపు లేకుండా పోయింది. రాత్రి 10 దాటితే వైన్స్ షాప్ లు ఓపెన్ చేయకూడదని రూల్స్ (నియమ నిబంధనలు) ఉన్నా వైన్ షాప్ ఓపెన్ చేయడంలో అంతర్యమేమిటని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో బెల్టు షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని నిబంధనలకు విరుద్ధంగా సమయపాలన పాటించకుండా రాత్రి పది గంటల సమయం దాటినా మద్యం అమ్ముతున్నారని ఇట్టి విషయంపై అధికారులు ఎటువంటి చర్య తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో ఖండిస్తున్నారు. ఈ తతంగం అంతా అధికారులకు తెలియదా తెలిసే అధికారులు సహకరిస్తున్నారా అని పట్టణ మరియు మండల ప్రజానికంలో గుసగుసలు వెల్లువెత్తాయి. వైన్ షాపులపై నిఘా కరువైందని ఆరోపిస్తున్న పట్టణ, మండలం ప్రజలు. నిభందనలు అతిక్రమిస్తున్న సమయపాలన పాటించని వైన్సులపై (మద్యం షాపులు) తక్షణమే చర్యలు తీసుకోవాలని పట్టణ, మండల ప్రజలు ఉన్నతాధికారులను కోరారు.

# ముగిసిన ఎం.ఎల్.సీ ఎన్నికల ప్రచారం



**తరంగాలు- అశ్వారావుపేట:**

నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజక వర్గం ఉప ఎన్నికల ప్రచారం శనివారం తో ముగిసింది. ఈ నియోజక వర్గం పరిధిలోని,ఖమ్మం పార్లమెంట్,అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లో కాంగ్రెస్,వామపక్ష శ్రేణులు ప్రచారం నిర్వహించారు. శనివారం పలువురు పట్టభద్రులు ను కాంగ్రెస్ నాయకులు కలిసి ఓట్లు అభ్యర్థించారు.

# ఏసీబీకి చిక్కిన రావులపాలెం టౌన్ సీఐ ఆంజనేయులు

**తరంగాలు- న్యూస్ రావులపాలెం,**

ఏసీబీకి చిక్కిన సీఐ ఆంజనేయులు పోలీస్ స్టేషన్లో యాభై వేలు లంచం తీసుకుంటూ రావులపాలెం టౌన్ సీఐ ఆంజనేయులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. గతంలో కోడిపందాలు వేసిన నేపధ్యంలో కుచ్చర్లపాటి లక్ష్మణ్ రాజు అనే వ్యక్తి పట్టుబడ్డాడు. అప్పటి నుండి కేసులో చిన్న సెక్షన్లు వేస్తానని, లేదంటే ఛార్జ్ షీట్లో కఠిన సెక్షన్ లు పెట్టి, రౌడీ షీట్ వేస్తానని సీఐ హెచ్చరించారు. తన బాధలు చెప్పినా పట్టించుకోని సిఐ ఆంజనేయులు, మరింతగా





డబ్బులు ఇవ్వాలని వేధింపులకు గురిచెయ్యడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. శనివారం నాడు యాభై వేలు లంచంగా ఇవ్వగా, ఆంజనేయులను ట్రాప్ చేసి రాజమండ్రి ఏసీబీ డిఎస్పీ శ్రీహరిరాజు ఆధ్వర్యంలో వారి బృందం రెడ్ హ్యాండెడ్ గా సీఐ ని పట్టుకున్నారు.



# ధనుష్ స్వీయ సినిమా రాయన్

తమిళ నటుడు ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలతో లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే ఈ ఏడాది సంక్రాంతికి 'కెప్టెన్ మిల్లర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్న ఈ హీరో ప్రస్తుతం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేరా అనే సినిమా చేస్తున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం ధనుష్ తన 50వ సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా పేరు రాయన్. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మటన్ కొట్టు రాయన్‌గా ధనుష్ లుక్ వైరల్ అయ్యింది. ఇక ఇదే సినిమాలో సందీప్ కిషన్‌తో పాటు కాళిదాస్ జయరాం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసిన చిత్రబృందం పీచు మిఠాయి అంటూ రొమాంటిక్ పాటను విడుదల చేసింది. ఇక ఈ పాటలో సందీప్ కిషన్, అపర్ణ బాలమురళి రోమాన్స్ ఆకట్టుకునేలా ఉంది. విజయ్ ప్రకాష్, హరిప్రియ కలిసి పాడిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం, ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, విష్ణువిశాల్, దుషారా విజయన్, సెల్వ రాఘవన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# జిమ్ డ్రెస్‌లో ఫోటోలు ఇష్టం ఉండదు

మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో జాన్వీ

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన తాజా సినిమా 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు. తనకు చరిత్ర అంటే ఎంతో ఆసక్తి అని చెప్పిన జాన్వీ.. బీఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీల గురించి మాట్లాడారు. 'ఈ ఇద్దరి గురించి వినడం, మాట్లాడటం నాకెంతో ఇష్టం. వీళ్లు మన సమాజానికి ఎంతో సాయం చేశారు. ఎంతోమందిలో స్ఫూర్తి నింపారు. అందుకే ఈ ఇద్దరికీ సంబంధించిన ఏ అంశమైనా నాకు ఆసక్తిగానే ఉంటుంది. కులాలపై అంబేద్కర్ దృక్కోణం ముందునుంచీ చాలా కఠినంగానే ఉండేది. కాలక్రమేణా గాంధీ దాన్ని మారుస్తూ వచ్చారు. మన సమాజంలో కుల సమస్య అనేది ఒక్కొక్కరికీ ఒక్కోలా ఉంటుంది. కులంపై మూడో వ్యక్తి అభిప్రాయం.. ఆ జీవితాన్ని అనుభవిస్తున్న వారి అభిప్రాయానికి మధ్య చాలా తేడా ఉంటుంది' అని చెప్పారు. ఇదే ఇంటర్వ్యూలో తన ఫొటోల గురించి జాన్వీ మాట్లాడుతూ.. 'సెలబ్రిటీల తాజా ఫొటోల కోసం అభిమానులు ఎప్పుడూ ఎదురుచూస్తుంటారు. అందుకే తారలు కనిపించగానే ఫొటోగ్రాఫర్లు కెమెరాలతో క్లిక్‌మని పిస్తుంటారు. నేను ఈ సినిమా ప్రమోషన్స్ కోసం 25సార్లు విమానంలో ప్రయాణించా.. విమానాశ్రయానికి వెళ్లేసరికే ఫొటోగ్రాఫర్లు సిద్ధంగా ఉంటారు. ఇక సినీతారల కోసం ఫొటోగ్రాఫర్లు ఎదురుచూసే మరో ప్రదేశం జిమ్. జిమ్ బయట సెలబ్రిటీలను చాలామంది ఫొటోలు తీస్తుంటారు. నన్ను అలా తీయొద్దని చాలాసార్లు అభ్యర్థించాను. ఎందుకంటే జిమ్ చేసే సమయంలో బిగుతుగా ఉండే దుస్తులు వేసుకుంటాను. ఆ దుస్తుల్లో తీసిన ఫొటోలు వైరలైతే నాకు అలాంటి డ్రెస్‌లే ఇష్టమని అందరూ భావిస్తారు. అందుకే జిమ్ బయట ఫొటోలు దిగడం నాకు నచ్చదు' అని చెప్పారు.




# ఈ సొగసరి ఇప్పుడు కుర్రాళ్లకు హాట్ క్రష్..

ఒకప్పుడు గ్లామర్‌కు దూరంగా ఉంటూ.. కేవలం యాక్టింగ్ స్కిల్స్‌తో ఫేం తెచ్చుకున్నారు ఎందరో హీరోయిన్లు. అయితే ఇప్పుడు ట్రెండ్ మారింది. నటనతో ఓవర్‌నైట్ సూపర్‌స్టార్‌లు కావడం కంటే.. గ్లామర్ షోతోనే ఎక్కువగా పేరు తెచ్చుకుంటున్నారు కొందరు హీరోయిన్లు. లిప్‌లాక్ సీన్స్, ఇంటిమేట్ సన్నివేశాలు, బికినీ లాంటి కురచ దుస్తులకు కూడా నో చెప్పట్లేదు ఈకాలంలో కొందరు నటీమణులు. యానిమల్ బ్యూటీ త్రిప్తి దిమ్రి ఇందుకు ఉదాహరణ. అంతకముందు సినిమాలకు ఆమెకు రాని గుర్తింపు.. ఒక్క యానిమల్ మూవీతో ఓవర్‌నైట్‌లో నేషనల్ క్రష్‌గా మారింది. ఇక ఇప్పుడు ఇదే కోవలోకి వస్తుంది ఈ బ్యూటీ కూడా. చూడటానికి సాదాసీదాగా.. పద్ధతిగా కనిపిస్తోన్న ఈ వయ్యారి.. సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫోటోలతో సెగలు రేపుతోంది. ఇటీవల శ్రీలంకకు వెకేషన్‌కు వెళ్లి బికినీలో హాట్ పోజులతో కుర్రాళ్లకు నిద్రలేకుండా చేసింది. ఈమె చేసింది ఒక్క సినిమానే.. తన నటనతో.. అలాగే హాట్ అండ్ స్టన్నింగ్ లుక్స్‌తో అన్ని ఇండస్ట్రీల కుర్రాళ్ల చూపులను తన వైపునకు తిప్పుకుంది. తెలుగులోనూ సత్తా చాటేందుకు సిద్దమైంది. గ్లామర్ షోకు ఏమాత్రం అడ్డుచెప్పని.. ఈ అందాల భామ దివ్య భారతి. తమిళ సినిమా 'బ్యాచలర్' మూవీతో ఓవర్ నైట్ కుర్రాళ్లకు హాట్ క్రష్‌గా మారిపోయింది ఈ తమిళ సోయగం. మొదటి సినిమాలోనే ముద్దులు, ఇంటిమేట్ సీన్స్‌తో ఆన్‌స్క్రీన్‌పై సెగలు పుట్టించింది ఈ అమ్మడు. ఆ తర్వాత మదిల్ మెల్ కాదల్, కింగ్ స్టన్, మహారాజా వంటి చిత్రాలు చేయడంతో పాటు 'జర్నీ' అనే వెబ్ సిరీస్‌లోనూ మెరిసింది దివ్యభారతి.

# ఆ సినిమా కోసం బూతులు మాట్లాడిన -అంజలి..

దక్షిణాదిలో మంచి టాలెంటెడ్ హీరోయిన్?గా పేరు సంపాదించుకుంది అంజలి. విభిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ ప్రేక్షకులకు దగ్గరయ్యింది ఈ తెలుగమ్మాయి. తెలుగు, తమిళం భాషలలో అనేక చిత్రాల్లో నటించింది. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో పల్లెటూరి అమ్మాయిగా కనిపించి అలరించింది. ప్రస్తుతం సెకండ్ హీరోయిన్, లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది. రామ్ చరణ్ నటిస్తోన్న గేమ్ ఛేంజర్ సినిమాతోపాటు విశ్వక్ సేన్ హీరోగా నటించిన గ్యాంగ్ ఆఫ్ గోదావరి సినిమాలో నటించింది. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొన్న అంజలి..ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ సినిమా కోసం మొదటిసారి తాను బూతులు మాట్లాడాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో రత్నమాల పాత్రలో నటించానని..ఇప్పటివరకు తాను నటించిన అన్ని పాత్రల కంటే ఈ మూవీలో తన రోల్ చాలా భిన్నంగా ఉంటుందని తెలిపింది. తాను ఒక సినిమాలో బూతులు మాట్లాడం ఇదే ఫస్ట్ టైమ్ అని తెలిపింది. ఇదే విషయాన్ని తన క్యారెక్టర్ కు డబ్బింగ్ చెప్పే సమయం కూడా తమ టీంకు చెప్పినట్లు తెలిపింది అంజలి. అలాగే బయట కూడా తన వ్యక్తిత్వం అలాంటిది కాదని.. ఎక్కువగా బూతులు అసలు మాట్లాడనని తెలిపింది. అలాంటిది రత్నమాల పాత్ర కోసం డైరెక్టర్ తనను సంప్రదించడం చాలా ఆశ్చర్యంగా అనిపించిందంటూ చెప్పుకొచ్చింది. అంజలి ఇప్పటికే ప్రూవ్డ్ యాక్టర్ అని.. ఎలాంటి పాత్రనైనా చేయగలదని.. అందుకే తమ సినిమాకు ఎంపిక చేసుకున్నట్లు డైరెక్టర్ కృష్ణ చైతన్య తెలిపారు





# విజయ్ కోసం నిర్మాతలు క్యూ.. ఇన్ని సినిమాలు బ్యాలెన్స్ చేయగలరా..?

ముందు సినిమాల ఫలితాలతో సంబంధం లేకుండా వరస అవకాశాలు అందుకునే హీరో విజయ్ దేవరకొండ. కొన్నేళ్లుగా సరైన సక్సెస్ లేకపోయినా.. ఈయన క్రేజ్ మాత్రం తగ్గట్లేదు. అగ్ర నిర్మాతల నుంచి వరసగా అవకాశం అందుకుంటూనే ఉన్నారు. ప్రస్తుతం దిల్ రాజు, మైత్రి మూవీ మేకర్స్, సితార ఎంటర్‌టైన్మెంట్స్‌లో సినిమాలు చేస్తున్నారు విజయ్.విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి సినిమాపై ఫోకస్ చేసారు. ఈ చిత్ర షూటింగ్ వైజాగ్‌లో జరుగుతుంది. ఇది సెట్స్‌పై ఉండగానే రవికిరణ్ కోలా, రాహుల్ సంక్రీత్యన్ సినిమాలు ప్రకటించారు నిర్మాతలు. వీటిలో రవికిరణ్ సినిమాను దిల్ రాజు.. రాహుల్ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్నారు. ఈ రెండూ భారీ బడ్జెట్‌తోనే రాబోతున్నాయి అప్పుడెప్పుడో కరోనా టైమ్‌లో సుకుమార్, విజయ్ దేవరకొండ సినిమాను ప్రకటించారు నిర్మాత కేదార్ సెలగంశెట్టి. ఆ తర్వాత మళ్లీ దానిపై ఊసే లేదు. కానీ ఇప్పుడు అదే నిర్మాత ఆనంద్ దేవరకొండతో గంగం గణేశా సినిమా నిర్మించారు. విజయ్, సుక్కు సినిమా ఆగిపోలేదని ప్రకటించారు. ప్రస్తుతం పుష్ప 2తో బిజీగా ఉన్నారు లెక్కల మాస్టారు. ఆగస్ట్ 15న పుష్ప 2 విడుదల కానుంది. దాని తర్వాత రామ్ చరణ్ సినిమా లైన్‌లో ఉంది. ఇది పూర్తవ్వడానికి కనీసం ఏడాదిన్నర పడుతుంది. ఈ లోపు గౌతమ్ తిన్ననూరి, రాహుల్, రవికిరణ్ సినిమాలు పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు విజయ్. అదే జరిగితే 2026లో విజయ్ దేవరకొండ, సుకుమార్ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వచ్చే అవకాశాలున్నాయి. చూడాలిక.. ఏం జరుగుతుందో..?

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**